
ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 06 మే , 2026 | పేజీలు : 06

## భార్య కాపురానికి రావాలంటూ సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : భార్య కాపురానికి రావాలంటూ సెల్ టవర్ ఎక్కివ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంగాదేవి సాయి ప్రకాష్ గత వారం రోజులు క్రితం తన భార్యతో గొడవ పడటంతో భార్య పుట్టింటికి వెళ్లింది.భర్త మనస్థాపానికి గురై భార్యను కాపురానికి తీసుకురావాలంటూ మైసమ్మ గుడి వద్ద ఉన్న సెల్ టవర్ కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపు చేశారు. విషయం పోలీసులకు తెలియడంతో పోలీస్ పెట్రోలింగ్ వాహనం అక్కడికి వెళ్లి ఫోన్లో తన భార్యతో సాయి ప్రకాష్‌తో మాట్లాడి సర్ది చెప్పడంతో కిందకు దిగాడు. సుమారు రెండు గంటల పాటు టవర్ పై తెగ హంగామా చేశాడు. అక్కడున్న స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



# రైతుల ఖాతాలో 48 గంటలలోపు డబ్బులు జమ

### రాష్ట్ర ఆహార పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు 48 గంటలలోపు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయుటకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని విసిహాల్ నందు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పిపిసి కేంద్రా ల నిర్వహణ, ధాన్యం నిల్వలు, రవాణా, మిల్లింగ్ సంబంధిత ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు వస్తున్నందు వలన పిపిసి కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన లారీల కొరత లేకుండా చూసుకోవాలని, అవసరమైతే అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పిపిసి కేంద్రాల నుండి ధాన్యం తరలింపు, ట్యాగింగ్, అప్‌డేట్లు తదితర సమాచారాన్ని రియల్ టైమ్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమాల పురోగతిని కమీషనర్‌కి వివరించి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్‌బాబు, జిల్లా మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ప్యాడి కొనుగోలు, నిల్వ, తరలింపు, మిల్లింగ్ ఏర్పాట్లపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి కె. నరసింహ, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్, జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, డిప్యూటి కమీషనర్ కొండలరావు, డిఎస్‌ఓ మోహన్‌బాబు, డిఎం శ్రీధర్ రెడ్డి, డిసిఓ ప్రవీణ్, డిఎంఓ నాగేశ్వరశర్మ, తహాశీల్దార్ కృష్ణయ్య, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు



**పిపిసి కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి**

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : పిపిసి కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి మండలంలో పిల్లలమర్రి కొనుగోలు కేంద్రం (పిపిసి సెంటర్)ను సందర్శించి, అక్కడ రైతులు, పిపిసి సిబ్బందితో ఇంటరాక్ట్ అయ్యారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియ, మౌలిక వసతులు, ధాన్యం నిల్వ, నిర్వహణ అంశాలను పరిశీలించి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి కె. నరసింహ, డిఎస్‌ఓ మోహన్ బాబు, డిఎం శ్రీధర్ రెడ్డి, డిసిఓ ప్రవీణ్, తహశీల్దార్ కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

# నేటితో మున్సిపల్ పాలనకు ముగింపు

### రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. రేపటి నుంచి అధికారుల పాలన

**ప్రజాపక్షం/నకిరేకల్** : నకిరేకల్ మున్సిపాలిటీ తొలి పాలకవర్గం పదవీకాలం నేటితో ముగియనుంది. 2020 డిసెంబర్ 16న మున్సిపాలిటీగా ఏర్పడిన నకిరేకల్‌లో 2021 ఏప్రిల్ 30న తొలి ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన పాలకవర్గం ఐదేళ్ల గడువు మే 6తో పూర్తయింది. రేపటి నుంచి మున్సిపాలిటీ పాలన అధికారుల ఆధీనంలో కొనసాగనుంది. రూ.15 కోట్ల పనులకు శ్రీకారం పాలకవర్గం గడువు ముగిసే వేళ పట్టణాభివృద్ధి పనులకు ఊపు వచ్చింది. నగరాభివృద్ధి కార్యక్రమం కింద రూ.15 కోట్లతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో రూ.10 కోట్లతో సీసీ రోడ్లు, రూ.5 కోట్లతో డ్రైనేజీ పనులు చేపట్టనున్నారు. టెండర్లు పూర్తై శ్రీ విజయసాయి ఏజెన్సీకి కాంట్రాక్టు ఖరారైంది.ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఆధునిక ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు.స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద ఘన వ్యర్థాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధమవుతోంది.రోజుకు సుమారు 10 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్న నకిరేకల్‌లో వెయిట్ బ్రిడ్జ్,సార్టింగ్ కన్వేయర్ బెల్ట్,బెయిలింగ్ మెషిన్,గార్డెన్ ష్రెడర్, ట్విన్ షాఫ్ట్ ష్రెడర్,ఎయిర్ బ్లోవర్ యంత్రాల కొనుగోలుకు డీపీఆర్ సిద్ధమవుతోంది. టీయూఎఫ్ఐడీసీ నిధులతో మంజూరైన రూ.9.70 కోట్ల పనులు కొనసాగుతున్నాయి. అన్ని వార్డుల్లో రూ.6.30 కోట్లతో 18 కిలోమీటర్ల సీసీ డ్రెయిన్ల నిర్మాణం 65 శాతం పూర్తయింది. స్టేడియం పక్కన రూ.1.70 కోట్లతో చేపట్టిన వర్షపు నీటి కాలువ పనులు 80 శాతం పూర్తికాగా,కోర్టు పక్కన రూ.1.70 కోట్లతో చేపట్టిన మరో కాలువ పనులు ప్రారంభ దశలో ఉన్నాయి.




**ఎన్నికలపై దృష్టి**

రాబోయే మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ చర్చలు మొదలయ్యాయి.ఈసారి నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ పదవిని జనరల్ కేటగిరీకి కేటాయించారు. 2021లో బీసీ జనరల్‌గా ఉన్న చైర్మన్ పదవి ఈసారి జనరల్‌గా మారడంతో అన్ని పార్టీల్లో ఆశావహులు కదులుతున్నారు. వార్డు రిజర్వేషన్లు ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ప్రకటించే అవకాశం ఉంది. అభివృద్ధి పనుల పురోగతి, రిజర్వేషన్ల సమీకరణాలు, ప్రజాభిప్రాయమే రానున్న ఎన్నికల్లో ప్రధాన అజెండాగా మారనున్నాయి.

## ఎంఎంటిఎస్ రైల్వే బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం

### ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/బీబీనగర్** : ఎంఎంటిఎస్ రైల్వే లైన్ విస్తరణలో భాగంగా బీబీనగర్ పట్టణంలో ఇళ్ల స్థలాలు భూములు కోల్పోతున్న బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని భువనగిరి ఎంపీ సామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం భూములు కోల్పోతున్న బాధితులతో ఎంపీ, ఎమ్మెల్యేను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగేంత వరకు రైల్వే అధికారులతో జిల్లా కలెక్టర్‌తో కలిసి తగిన విధంగా న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగారెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాసులు మాట్లాడుతూ రైల్వే విస్తరణలో సుమారు వందమంది కుటుంబాల ఇల్లు కోల్పోతున్నారని వారికి ఇళ్ల స్థలాలతో పాటు నష్టపరిహారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, బాధితులు ఉప సర్పంచ్ గోలి నరసింహ రెడ్డి, బాధితులు పాండురంగారెడ్డి, గోస్కొండ మహేష్ బాబు, కట్ట నరేష్, కట్ట వినోద్ పాల్గొన్నారు.



## మీ బిడ్డలను విచ్చలవిడిగా వదిలేస్తే పోలీసు చర్యలు: ఎస్ఐ

**ప్రజాపక్షం/మునగాల:** తల్లిదండ్రులు తమ బిడ్డలను విచ్చలవిడిగా వదిలేస్తే పోలీస్ చర్యలు తప్పవని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లరి చేసే యువత కేసుల్లో ఇరుక్కొని కోర్టుల చుట్టు తిరగాల్సి వస్తుందని, రాత్రి పది గంటల తర్వాత యువత గుంపులు, గుంపులుగా తిరుగుతూ అల్లర్లు చేయకూడదని, ఒక వేళ పోలీసులకు పట్టుబడితే నేరుగా జైలుకే వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. మీ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారి సంరక్షణ మార్గాలతో అదుపులో ఉంచుకోవాలని అన్నారు. యువత మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంది. చదువు, క్రమశిక్షణ, మంచి అలవాట్లు మీ జీవితాన్ని ఉన్నతంగా నిలబెడతాయని అన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాలే సామ్యేలు నియామకం

**ప్రజాపక్షం/మునగాల:** జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కాలే సామ్యేలును నియమిస్తున్నట్లు టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య నియామకపత్రాన్ని అందజేశారు. మండలంలోని బరాఖత్ గూడెం గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చురుకైన పాత్రను పోషించారు. పది సంవత్సరాలుగా గ్రామశాఖ అధ్యక్షుడిగా ఉంటూ తన భార్య జయమ్మను ఎంపిటిసి గెలిపించి వైస్ ఎంపిపిగా కొనసాగారు. అంతకు ముందు ఒక సారి సర్పంచ్‌గా పోటీ చేసి గెలుపుటంచులోకి వచ్చి ఓడిపోయారు.

## తెల్లబెల్లి సొసైటీ చైర్మన్‌ను సన్మానించిన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/అనంతగిరి:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాత పాలకవర్గాన్ని కొనసాగించాలని కోర్టు ఇచ్చిన అదేశాల మేరకు తెల్లబెల్లి సొసైటీ చైర్మన్‌గా బుర్ర వెంకటేశ్వర్లు పాలకవర్గ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వాయిలసింగారం సర్పంచ్ నందిగామ శ్రీనివాస్‌లు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా సోసైటీ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అమలయ్యే విధంగా కృషి చేస్తానని రైతులకు అందించే విత్తనాలు, ఎరువుల విషయంలో రైతులకు సమస్యలు తలెత్తకుండా చూస్తానని, సంఘం అభివృద్ధికి అహర్ని శలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, కంటు వేణు, కొల్లు సుబ్బారావు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో లేగ మృతి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రంలో రాజాపు గౌరవల్లు తండ్రి రాములు యొక్క లేగ దూడ అడ్డగూడూరు మండల కేంద్రంలోని దంతల గడ్డ ప్రాంతంలో ఉన్న తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మేతమేసుకుంటూ విద్యుత్ ఘాతంతో మృతి చెం దింది. లేగ విలువ రూ.30 వేలు ఉంటుందని ప్రభు త్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నారు.



## రామిశెట్టి బ్రహ్మం జీవితం, భవిష్యత్ యవతకు స్ఫూర్తి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అమరజీవి కామ్రేడ్ రామిశెట్టి బ్రహ్మం జీవితం, భవిష్యత్ యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అమరజీవి కామ్రేడ్ రామిశెట్టి బ్రహ్మం 25వ వర్ధంతి వేడుకలు హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్‌లో ఉన్నటువంటి రామిశెట్టి విశ్రాంతి ప్రాంగణం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సభకు సిపిఐ నాయకులు సోమగాని కృష్ణ అధ్యక్షత వహించారు. అరుణ పతాకాన్ని హుజూర్‌నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర రైతు



సంఘం ఉపాధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్, కౌన్సిలర్ చెనగాని సైదులు, గుండా రమేష్‌బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, చిట్టిపోతుల రమేష్, శ్రీనివాస్, ఇందిరాల వెంకటేశ్వర్లు, చేపూరి వెంకటేశ్వర్లు, రామిశెట్టి వీరనారాయణ, రాము పాల్గొన్నారు.

## కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన తమిళనాడు ప్రజలు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తమిళనాడు ప్రజలు కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు, బిఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ లు అన్నారు. తమిళనాడులో సోమవారం వెలువడిన అసెంబ్లీ ఫలితాలలో టి విక పార్టీ దళపతి విజయ్ ముఖ్యమంత్రి పీఠానికి చేరువలోకి రావడాన్ని హర్షిస్తూ బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్లలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో హేతువాదానికి పెద్దపీట వేసే రాష్ట్రంగా గుర్తింపు పొందిన తమిళనాడులో ఒక దళితుడు సిఎం కావడం దక్షిణాది రాష్ట్రాల్లో జరగబోయే రాజకీయ మార్పుకు శ్రీకారమన్నారు. తెలంగాణలో ఒక్కొక్క నియోజకవర్గానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, దీంతో పేద మధ్య తరగతి వర్గాలు, రాజకీయాలలో సేవాభావంతో పనిచేసే వారికి పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ సంప్రదాయానికి ఇంతటితో స్వస్తి పలకాలని కోరారు. మల్లయ్య, వెంకట్, బిక్షం, శ్రీనివాస్, నర్సయ్య, నాగరాజు, చిన్న అబ్రహం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎవరి ప్రాణాలు పోకూడదు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రోడ్డు ప్రమాదంలో ఎవరు ప్రాణాలు పోకూడదు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో పోలీసు అనుక్షణం కృషి చేస్తున్నామన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సూర్యాపేట ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ తరపున సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ వారి సౌజన్యంతో హెల్మెట్ పంపిణీ చేశారు. సమాజంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి అంశాలు, పోలీసు కార్యకలాపాలు, శాఖల కార్యకలాపాలు ఇతర అంశాల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు, సమాజానికి చేరవేయడంలో జర్నలిస్టులు అనుక్షణం పనిచే



స్తున్నారని అన్నారు. ఎండ, వాన, చలి అనక పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్స్ అందజేయడం జరిగిందన్నారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రమాదాల సమయంలో ప్రధాన రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, 7 స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ అధికారి మల్లేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ నగదు బహుమతి

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు ప్రథమ ర్యాంక్ సాధించిన బాతుకమల్లేశం తండ్రి బాతక మారయ్య ద్వితీయ ర్యాంక్ సాధించిన ఎర్ర జ్యోతిబస్ తండ్రి కాటమయ్యకు నగదు ప్రోత్సాహక బహుమతిని ఎర్ర రాజకుమార్ తండ్రి ఎర్ర మహాలింగం కానిస్టేబుల్ తన ప్రథమ జీతం నుండి ఏదైనా సత్కార్యం చేయాలనే సదుద్దేశంతో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు. వారికి మా పాఠశాల తరపున ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు. ప్రధానోపాధ్యాయులు ఎం.మురళీధర్, ఉపాధ్యాయులు సఫియా బేగం, కోట విజయ వెంకన్న, ఏబిపిసి చైర్మన్ చీమలపాటి కృష్ణవేణి పాల్గొన్నారు.



## నివాళులు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ వార్డుసభ్యులు గర్దాస్ వేణు తల్లి గర్దాస్ జనమ్మ గుండెపోటుతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పున బాలకిషన్, పల్లివాడ మాజీ సర్పంచ్ గంగుల వెంకట రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం పాల్గొన్నారు.





## గుడి నుంచి బడిగా అవతరించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని సిరిపురం గ్రామంలో స్వాతంత్ర్యానికి పూర్వం స్థానిక శ్రీకోదండరామస్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటైంది. కాలక్రమేణా దాతల సహకారంతో 1950వ సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా నెలకొల్పారు. మండల పరిధిలో రెండవ అతి పెద్ద హైస్కూల్ గా పేరుగాంచింది. అప్పట్లో సమీప గ్రామాల నుంచి విద్యార్థులు తరలివచ్చి విద్యను అభ్యసించేవారు. నాటి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అట్లూరి సత్యనారాయణరెడ్డి విద్యా వ్యాప్తికి, హైస్కూల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగుతూ వస్తున్నారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి దర్గా ఉ పేందర్ పదోన్నతి పొంది ప్రస్తుత ఇదే హైస్కూల్‌లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా నియామకం కావడం విశేషం.

## సమర్ధవంతంగా ఆరోగ్య సేవలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రజలకు గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలు సమగ్రవంతంగా అందించాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్ అన్నారు. మంగళవారం జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రసిద్ లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకగా క్షయ, కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, పిహెచ్‌సి వ్యాక్సిన్, తల్లి బిడ్డల ఆరోగ్యం, టీకాలు, నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్, సిహెచ్‌వో సి.పద్మ, సూపర్‌వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి, శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మోతిలాల్



**ప్రజాపక్షం/పాలకవీడు:** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పాలకవీడు మండలం బెట్టెతండాకు చెందిన మాలోతు మోతిలాల్ నాయక్‌ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ఉత్తర్వులు జారీ చేశారు. మోతిలాల్ నాయక్ పాలకవీడు మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషికి గుర్తింపు గా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ల సిపారసు మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలతో నియామకం జరిగింది.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షునిగా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన చలసాని శ్రీనివాసరావును టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చలసాని శ్రీనివాసరావు కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తిస్తూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ప్రతిపాదనతో జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించారు. శ్రీనివాసరావు గతంలో ఉమ్మడి నల్లగొండజిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన సతీమణి చలసాని మంజుల కల్లూరు గ్రామ సర్పంచ్‌గా పనిచేస్తున్నారు.



# ప్రభుత్వ సలహాదారును మర్యాపూర్వకంగా కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల నియమితులైన మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావును ఆయన నివాసంలో మంగళవారం ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతరావుకు ఉన్న రాజకీయ అనుభవం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన కీలకపాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వీయ గణనకు కేవలం 5రోజుల గడువు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : స్వీయ గణన చేసుకునేందుకు ఇంకా కేవలం 5 రోజులు మాత్రమే గడువు ఉందని, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు, ఐటి రంగ నిపుణులు అన్ని వర్గాల వారు స్వీయ గణన పాల్గొని వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ఇంకా నమోదు చేసుకోని వారు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. జనగణన సంబంధించి స్వీయ గణన మే 10వరకు అవకాశం ఉందని, మొదటి దశలో భాగంగా నిర్వహించే గృహ లెక్కింపు, గృహ పరిస్థితుల లెక్కింపు కోసం ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు. జిల్లా ప్రజలు తమ ఇంటి, కుటుంబ వివరాలను ప్రభుత్వ అధికారిక వెబ్ పోర్టల్ https://se.census.gov.in ద్వారా స్వయం గా నమోదు చేసుకోవచ్చని, మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారా నైనా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని తెలిపారు.

# నేతన్నకు ఆరోగ్య భద్రత వైద్య శిబిరం

ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండల కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ నందు మంగళవారం చేనేత కార్మికులకు 'నేతన్నకు ఆరోగ్య భద్రత మెగా వైద్య శిబిరం ' కార్యక్రమాన్ని రామన్నపేట గ్రామసర్పంచ్ గరిక సత్యనారాయణ ప్రారంభించారు. ఈ శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కంటి డాక్టర్లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో మొత్తం 75 మందికి గాను 50 మగవారికి, 25 మంది స్త్రీలకు వివిధ రకముల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘ అధ్యక్షులు జెల్ల వెంకటేష్, పట్టణ శాఖ అధ్యక్షులు రచ్చ యాదగిరి, మునిపంపుల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, గోపాల్ హెచ్ ఈ ఓ సూపర్వైజర్లు వాణిశ్రీ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# ధాన్యం దిగుమతికి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు



ప్రజాపక్షం/మునుగోడు: మండలానికి చెందిన ధాన్యాన్ని తరలించడానికి ఎన్నడూ లేని విధంగా మిర్యాలగూడ డివిజన్‌లోని 30 మిల్లులను కేటాయించేలా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించిందని డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతులకు అండగా ఉండాల్సిన ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయని, రైతుల విషయంలో ఎవరైనా అండగా ఉండి సమస్యను పరిష్కరించేలా సూచనలు ఇవ్వాలని హితవు పలికారు.మంగళవారం మండలంలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గతం కంటే ఎక్కువ ధాన్యం దిగుబడులు వచ్చిన నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్ల త్వరితగతిన పూర్తి చేయాలని ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. గత సంవత్సరం మండలంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా,ఈసారి 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,తహసీల్దార్ నేలపట్ల నరేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# రూ.6 కోట్లతో నకిరేకల్‌లో అభివృద్ధి పనులు



ప్రజాపక్షం/నకిరేకల్ : మున్సిపాలిటీలో రూ.6 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు,ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి మరో రూ.20 లక్షల పనులకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నకిరేకల్‌లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు.పట్టణంలో ఏ ప్రాంతంలో సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సాయిబాబా మందిరంలో నకిరేకల్, కేతపల్లి, కట్టంగూర్ మండలాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 12 మంది నేత కార్మికులకు నేతన్న భీమా కింద ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.60 లక్షల భీమా చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కట్టంగూరు మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి,తహసీల్దార్లు యశ్వంత్ రాజ్,పుష్పలత,మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్,ఏఈ గౌతమ్ పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యం



ప్రజాపక్షం/చండూరు: ప్రతినెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు దంపతులు గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించి గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తుంది. అందులో భాగంగా 29వ నెల నిత్యవసర సరుకుల పంపిణీని మంగళవారం నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీజీ పౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంత వరకు గాంధీజీ పౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యవసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, గాంధీజీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ పులిపాటి రాధిక, చిలుకూరి రామేశ్వరి, బోడ యాదయ్య, ఐషిపాక యాదగిరి, బోడ విజయ్ , గోపి పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని ఇన్‌చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రుషేంద్ర మణి అన్నారు. మంగళవారం పట్టణం లోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఎవరైనా నకిలీ విత్తనాలు, పరుగుమందులు, ఎరువులను రైతులకు విక్రయిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. దుకాణాల ఎదుట ఎమ్మార్పీ ధరల పట్టికను ప్రదర్శించాలని, ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవన్నారు. రైతులు కొనగోలు చేసిన విత్తనాలు, ఎరువుల బిల్లులను భద్రపరుచుకోవాలని, పంట నష్టం జరిగితే సదరు కంపెనీ నుంచి నష్టపరిహారం అందించేందుకు వీలుంటుందన్నారు. రైతులు వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సూచనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ మిర్యాలగూడ అధ్యక్షుడు తెల్ల జవహర్‌బాబు, ఏఈవో షఫి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసీల్దార్‌ను వెంటనే నియమించాలి

ప్రజాపక్షం/చండూరు: తహసీల్దార్ కార్యాలయంలో కీలక పాలనాధికారిగా ఉండే డిప్యూటీ తహసీల్దార్‌ను చండూరు తహసీల్దార్ కార్యాలయానికి వెంటనే నియమించాలని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన చండూరులో మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు , ఇటు కార్యాలయానికి వచ్చే ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించే అధికారి లేకపోవడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో భూరికార్డుల నిర్వాహణ , సర్టిఫికెట్ల జారీ, కార్యాలయంలో జనరల్ అడ్మినిస్ట్రేషన్ పనులలో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సాదాబైనామా విషయంలో ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ నిర్లక్ష్య వైఖరి వహిస్తుండడంతో సాదాబైనామా క్రింద భూములు కొన్న పేద రైతులు కార్యాలయం చుట్టు తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. చండూరు తహసీల్దార్ కార్యాలయానికి తక్షణమే డిప్యూటీ తహసీల్దార్‌ను నియమించి మండల ప్రజలకు , రైతులకు సత్వర సేవలు అందించే విధంగా చూడాలని సతీష్ కుమార్ రెవిన్యూ ఉన్నతాధికారులను కోరారు.

# యూరియా వాడకాన్ని తగ్గించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైతులు పచ్చిరొట్ట పైర్లను సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నాలని భూసారాన్ని పెంపొందించడంతోపాటు యూరియా వాడకాన్ని తగ్గించాలని కంపసాగర్ పరశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ వి.రవి, కేవీకే ఉద్యానవన శాస్త్రవేత్త హిమబిందు సూచించారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి రైతు వేదికలో మంగళవారం తెలంగాణ వ్యవసాయశాఖ, విశ్వవిద్యాలయం సంయుక్తంగా రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో అన్నదాతలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనాలు వ్యవసాయంలో అధికంగా వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా కూరగాయల సాగు పంటపై వైవిధ్యీకరణపై అవగాహన కల్పించారు. ఎరువులు అధికంగా వాడడం ద్వారా భూసారం పూర్తిగా దెబ్బతింటున్న పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. అదేవిధంగా సేంద్రీయ వ్యవసాయంపై అడుగులు వేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.చంద్రశేఖర్, ఉప సర్పంచ్‌లు మాతంగి రవి, సత్యనారాయణరెడ్డి, ఏఈవో గోపి, అభ్యుదయ రైతులు జె.అరుణ, ఎం.వసంత తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మహిళల్లో ఆత్మస్థైర్యం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: విద్యతోనే మహిళల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని అందులో భాగంగానే ప్రభుత్వం తీసుకొచ్చిన ఉల్లాస్ ప్రోగ్రాం ద్వారా అమ్మకు అక్షరమాల వంటిదని మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమంలో భాగంగా మెప్మా రిసోర్స్ పర్సన్స్‌కు, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులకు, ఎస్ఎల్ఎఫ్ మెంబర్స్‌కు ట్రైనింగ్‌ను మున్సిపల్ కార్యాలయంలో ఇవ్వగా ఆమె పాల్గొని మాట్లాడారు. చదువు రాని వాళ్లకు చదువు చెప్పి చదవడం, రాయడం , అక్షరాలను, అంకెలను గుర్తించడం నేర్పే ఉల్లాస్ కార్యక్రమం చాలా ఉత్తమమైందన్నారు. చదువు రాకుండా ఉండి సమస్యలతో బాధపడే వారికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ ఐక్కయ్య, సీఆర్‌పీలు పద్మ, రమాదేవి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల సద్వినియోగం

**ప్రజాపక్షం/నిడమనూరు:** రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమం కోసం అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం సూచించారు.మంగళవారం తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో పలువురికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను,మార్కెట్ యార్డ్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసి ల్దార్ జంగాల కృష్ణయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంగి శివమరయ్య, నర్సింగ్ విజయకుమార్,పోలే రవి,కొండ శ్రీనివాస్ రెడ్డి,ఆలంపల్లి కృష్ణ పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా అనిరెడ్డి రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మండలానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డిని నియమిస్తూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం రాత్రి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ నియామకంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మందుల సామేల్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చార్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సత్యనారాయణ మృతి పార్టీకి తీరనిలోటు

**ప్రజాపక్షం/నూతనకల్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తండు సత్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్ళ సింగారం గ్రామంలో సత్యనారాయణ మృతదేహానికి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయునిగా, మండల విద్యాధికారిగా, కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఎన్నో సేవలు చేశారని వారి మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, పిఆర్‌టియు అధ్యక్షులు మహేశ్వరం వెంకన్న, సర్పంచ్ జటంగి గణేష్ యాదవ్, నాయకులు బొడ్డుపల్లి అంజయ్య, బూరెడ్డి సంజీవరెడ్డి, మట్టిపల్లి గంగయ్య, జహంగీర్, జటంగి గణేష్ పాల్గొన్నారు.



## విద్యార్థులు లక్ష్య సాధన దిశగా ప్రయత్నం చేయాలి

**:జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్**



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన పద్మనగర్ లో గల మిర్యాల కమలమ్మ వెంకటేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బడుగు చంద్ర శేఖర్ పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మిర్యాల కమలమ్మ వెంకటేశం ప్రభుత్వ పాఠశాల దాత మిర్యాల యాదగిరి సోదరులను అభినందించారు.ఎల్లవేళలా పాఠశాలకు అందుబాటులో ఉంటూ పాఠశాలకు అవసరమైన సహాకారం అందిస్తున్నందుకు అభినందించారు.ఈ సందర్భంగా మిర్యాల యాదగిరి మాట్లాడుచూ మా తల్లి తండ్రులు మిర్యాల కమలమ్మ వెంకటేశం పేరుతో ప్రభుత్వ పాఠశాలను పేద విద్యార్థులు చదువుకోవటానికి నిర్మించామని,అంతే కాకుండా ఎల్లవేళలా విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తూ, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని,ఈ విధంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.అంతే కూడా విద్యార్థులు భవిష్యత్తులో చదవటానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఉష జాతీయ యువజన పురస్కార గ్రహీత గంజి రాజేందర్,కాలనీ వాసులు చెరిపెల్లి జయ ప్రకాష్,పాఠశాల ఉపాధ్యాయులు అనిత, విజయ్ కుమార్, నరేష్, సాఫియా, సిబ్బంది రాపోలు సుధర్మ తదితరులు పాల్గొన్నారు.

## 'మన భద్రత- మన రక్షణ' మన చేతుల్లోనే




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మన భద్రత, మన రక్షణ మన చేతుల్లోనే ఉంటుందని కోదాడ డిఎస్‌పి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణ గోల్డ్ షాపు అసోసియేషన్ సభ్యులతో హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిస్‌పి మాట్లాడుతూ గోల్డ్ షాపు యాజమానులకు భద్రత అంశాల పట్ల అవగాహన కల్పించారు. వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్థక పరమైన వ్యాపార సముదాయాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని, రక్షణచర్యలు సైతం తీసుకునేలా షాపు యాజమానులు మోటివేట్ చేయాలని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా సూచించినట్లు డిఎస్‌పి తెలిపారు. దుకాణంలో బంగారం వస్తువులను ప్రదర్శించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి సమయంలో 24 గంటలు పోలీస్ బిట్ సిస్టం పెంచడం జరిగిందని తెలిపారు. హుజూర్‌నగర్‌లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో త్వరలో రానున్న బక్రీద్ పండుగను జరుపుకోవాలని కోదాడ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు లు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని పోలీస్‌శాఖ అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలోని మత పెద్దలకు, గోరక్షణ సంఘాలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ రవాణాకు సంబంధించి సర్కిల్ పరిధిలో సరిహద్దు చెక్ పోస్టుల ఏర్పాటు చేశామని, నిరంతరంగా తనిఖీలు నిర్వహిస్తామని, పశువుల అక్రమ రవాణాపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ బండి మోహన్‌బాబు, పోలీస్ సిబ్బంది, గోల్డ్‌షాపు యాజమానులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి ద్వారా సుస్థిర ఆదాయంపై అవగాహన



**ప్రజాపక్షం/డిండి;** నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో రైతుల అవగాహన కొరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్క జోన్న పరిశోధన విభాగం శాస్త్రవేత్త డా. ఆర్. సుశీల, వరి పరిశోధన విభాగం శాస్త్రవేత్త డా. బి లక్ష్మీ ప్రసన్నలు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించుకోవడం గురించిన నేలతల్లి ఆరోగ్యం కాపాడడం గురించి, అవసరం మేరకే రసాయానాలు వినియోగించడం పై మరియు పంట మార్పిడిపై అవగాహన కల్పించారు. మార్కెట్‌లో గిరాకి ఉన్న రకాల వివరాలను తెలియజేయడంతో పాటు, సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించడంపై, సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించడం పై అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఎన్. రవి, పి. కృష్ణయ్య, కొండల్, విస్తరణాధికారులు సాయితేజ, అపర్ణ, వనజ, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి



**ప్రజాపక్షం/నూతనకల్ :** ప్రభుత్వ ఆసుప్రతిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని పిఓఎమ్‌హెచ్‌ఎన్ డాక్టర్ నాజీయా అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశా డే సమావేశంలో హాజరై మాట్లాడారు. 12 వారాలలోపు గర్భవతులను గుర్తించి ఎంసిహెచ్ పోర్టల్ ఆన్లైన్ చేసి మెడికల్ ఆఫీసర్ ద్వారా పరీక్షలు చేయించాలని సూచించారు. ప్రతి గర్భిణి స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలవరీ చేయించేలా చూడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు ప్రతి నెల దాదాపు 10 డెలివరీలైన అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రితరెడ్డి, సిహెచ్ఓ చరణ్ నాయక్, పిహెచ్ఎన్ దయామణి, హెచ్ఎస్ చిన్ని, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి ఇంటికి వెళ్లి శిక్షణ ఇస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు



**ప్రజాపక్షం/కోదాడ:** 2026 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలు తెలుగు సబ్జెక్టులో ఫెయిల్ ఐన విద్యార్థి బైరం ప్రశాంత్‌రెడ్డి కోదాడ పట్టణంలోని నయానగర్‌లోని జ్యోతి అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నాడు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి వినికిడి, మాట్లాడటం లోపం కారణంగా పదవ తరగతి పరీక్షలలో ఒకే ఒక్క సబ్జెక్టు తెలుగులో ఉత్తీర్ణత మార్కులు సాధించలేకపోయాడు. తెలంగాణ విద్యాశాఖ, జిల్లా కలెక్టర్, కోదాడ మండల విద్యాధికారి అదేశాల మేరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫెయిలైన విద్యార్థులకు రెమిడీయల్ తరగతులు నిర్వహణలో బాగంగా విద్యార్థి పాఠశాలకు రాలేని పరిస్థితుల్లో పాఠశాల ఉపాధ్యాయుడు ముక్కామాల జానకిరామ్ బాధ్యతయుతంగా విద్యార్థి ఇంటి దగ్గరకు వెళ్లి జూన్ 5 నుండి జరగనున్న సప్లమెంటరీ పదవ తరగతి పరీక్షలకు తెలుగు సబ్జెక్టులో ఉత్తీర్ణత పొందటానికి కావాల్సిన శిక్షణను అందిస్తున్న సందర్భాన్ని కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. మార్కేండేయ, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయుడు ఇంటి దగ్గరకు వచ్చి తన కుమారుడు పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందడానికి శ్రద్ధ తీసుకుని బాధ్యతగా శిక్షణ అందిస్తున్న ఉపాధ్యాయుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## నిరుపేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ




**ప్రజాపక్షం/మునుగోడు:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని చండూరు సీఐ రాము, తహసీల్దార్ నరేష్ అన్నారు.మంగళవారం మునుగోడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్‌లో నిరుపేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు విద్యలో మరింత ముందుకు సాగేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎస్సై రవి, కనగల్ ఎస్ఐ రాజీవ్ రెడ్డి,చండూరు ఎస్ఐ శివకుమార్,సర్పంచ్ పాలకూరి రామాదేవి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారబోయిన రవి,పాలకూరి నర్సింహ గౌడ్,మిర్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని గడ్డిపల్లి కెవికె శాస్త్రవేత్త శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణంపై అవగాహన కల్పించారు. రైతుల ఆర్థికాభివృద్ధి ఆయిల్‌ఫామ్ సాగు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో నీటిని ఆదా చేయడంతోపాటు అంతర పంటల సాగు ద్వారా మరింత ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సైదులు, ఏడిఏ రమేష్, ఆర్టికల్చర్ ఆఫీసర్ ప్రమీద, రాము, ఏఓలు గణేష్ పాల్గొన్నారు.

## వేసవిలో దొంగల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/మర్రిగూడ :** వేసవిలో దొంగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీఐ రాజు సూచించారు. శుభకార్యాల కోసం ఊర్లకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రాత్రి వేళల్లో ఆరుబయట నిద్రించేటప్పుడు బంగారు ఆభరణాలు ధరించవద్దని హెచ్చరించారు.భద్రత కోసం ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు.



## తిమ్మాపురం పిఏసిఎస్ చైర్మన్‌గా శ్రీశైలం యాదవ్

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నేరడుగొమ్ము మండలం తిమ్మాపురం సొసైటి (పిఏసిఎస్)చైర్మన్‌గా కొండ్ర శ్రీశైలం యాదవ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కోర్టు తీర్పుతో గతంలో ప్రభుత్వం ఇచ్చిన జీవో రద్దు కావడంతో డైరెక్టర్లతో కలిసి ఆయన బాధ్యతలు చేపట్టారు. రైతులెవరు ఇబ్బంది పడకుండా అధికారులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే తన మొదటి ప్రాధాన్యత అని శ్రీశైలం యాదవ్ తెలిపారు.

## బిఆర్ఎస్ నియోజకవర్గ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** ఈనెల 7వ తేదీన కోదాడలో జరిగే బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి మాజీ మంత్రి, శాసనసభ ఉప నాయకులు తన్నీరు హరిష్‌రావు హాజరవుతున్నందున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నడిగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రైస్ మిల్లుల సందర్శన



**ప్రజాపక్షం/రామన్నపేట :** జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వెంక రెడ్డి రామన్నపేట మండ లంలోని ఇంద్రపాలనగరం విద్యా ఆగ్రో రైస్ మిల్లును మంగళవారం తనిఖీ చేశారు. జనంప ల్లిలో ఉన్న సాయి శ్రీ రైస్ మిల్లు కూడా సందర్శించారు. ఇట్టి మిల్లులో ఉన్నటువంటి లారీలను వెంటవెంటనే ఖాళీ చేయించి తిరిగి సెంటర్లకు పంపవలసిందిగా మిల్లుల యాజమాన్యం వారిని ఆదేశించారు. మిల్లు వద్ద సరిపోను హమాలీలను, ఏర్పాట్లను వెంటనే పెంపొందించి త్వరితంగా లారీలను ఖాళీ చేయించి మండలంలోని రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడ వలసినదిగా ఆదేశించినారు. వీరి వెంట డిఎంసి ఎస్.హరికృష్ణ, డిసిఎస్ఓ ఏ.రాజు, తహసీల్దార్ లాల్ బహదూర్, డిటిసిఎస్ బాలమని, కె.సురేష్ రెడ్డి, ఆర్ఐ శోభ, జిపిఓస్ పాల్గొన్నారు.

## నకిరేకల్ ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్‌గా గురులింగం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్‌గా గురులింగం బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం చిట్యాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆయనకు నకిరేకల్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.ఇప్పటి వరకు నకిరేకల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన ఎం. రంజిత్‌కుమార్ హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ లో ని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా బదిలీ అయ్యారు.

# మున్సిపల్ స్థలం దర్జాగా కబ్జా

**తెల్లారేసరికల్లా వెలసిన డబ్బాకొట్టు**
**తొలగించాలని కమిషనర్, చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు**

**ప్రజాపక్షం/కోదాడ:** మున్సిపాలిటి పరిధిలోని 32వ వార్డులో యాదవ్ నగర్‌లో తెల్లారే కల్లా మున్సిపాలిటి స్థలంలో భారీ డబ్బాకొట్టు వెలసింది. ఆ వార్డుకు చెందిన ఓ నాయకుడు ప్రమేయంతోనే ఈ నిర్వాహం జరిగినట్లు అవార్డుకు చెందిన పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే కోదాడ ప్రధాన రహదారి పక్కన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణకు, టెలికాం కార్యాలయం ప్రహరిగోడకు అనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాల్లో కొందరు స్వార్ధపరులు ఇష్టారాజ్యంగా డబ్బాకొట్లు ఏర్పాటు చేసుకుని అద్దెలకు ఇవ్వడం అందరికి తెలిసిందే. ఇలా మున్సిపాలిటి స్థలాలను అక్రమించుకుని దాదాపు 150 నుంచి 200 బడ్డీకొట్లు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు పలు వ్యాపారాలు నిర్వహిస్తున్న వీధులకు ఇరువైపులా కాలువలపై కూడా చిన్న చిన్న బడ్డికొట్లు నిర్వహిస్తున్నారు. గతంలో సదరు బడ్డికొట్లను తొలగించేందుకు ప్రయత్నాలు జరిగాయే తప్ప తొలగించలేదు. ఈ పరిణామంలో తాజాగా 32వ వార్డులో మున్సిపాలిటి వాహనాలు నిలిచే స్థలంలో ఓ భారీ డబ్బాకొట్టు వేస్తుంటే మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని ఆ వార్డు ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.



**తక్షణమే బడ్డికొట్టును తొలగించాలి**
**మాదాల ఉపేందర్ 32వ వార్డు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి**

32వ వార్డులో మున్సిపాలిటి వాహనాలు నిలిచే స్థలాన్ని కబ్జా చేసి అందులో ఏర్పాటు చేసిన బడ్డికొట్టును తక్షణమే తొలగించాలి. గతంలో సదరు మున్సిపల్ స్థలంలో గ్రంధాలయం నిర్వహించారని, అది శిధిలం కావడంతో చదును చేసి మున్సిపాలిటి వాహనాలు నిలిచేందుకు వినియోగించుకుంటున్నారు. అయితే ఇప్పుడు ఆ వార్డులోని ఓ నాయకుడు అక్రమంగా బడ్డికొట్టును ఏర్పాటు చేసుకుని అద్దెకు ఇచ్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. తక్షణమే మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జోక్యం చేసుకుని సదరు బడ్డీకొట్టును తొలగించి మున్సిపల్ స్థలాల అక్రమనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# రక్షక భటులు, బాధితులకు మధ్య ఘర్షణ

**పోలీసులు లాఠీలకు పని...అసలేం జరిగింది**
**శాలిగౌరారం మండలం చిత్తలూరు**
**గ్రామంలోఘర్షణపై భిన్న వాదనలు**





**ప్రజాపక్షం/నకిరేకల్,(శాలిగౌరారం):** మండలంలోని చిత్తలూరు గ్రామంలో గోడ వివాదంలో చోటుచేసుకున్న ఘర్షణ,అనంతర పరిణామాలు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.విధుల్లో ఉన్న పోలీసులపై గ్రామస్థులు రాళ్లతో దాడి చేశారనేది పోలీసుల వాదన కాగా అదుపులోకి తీసుకున్న నిందితుడిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారనేది మానవ హక్కుల వేదిక బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణ. ఒకే ఘటనపై రెండు వాదనలు వినిపిస్తుండటంతో అసలేం జరిగిందన్నది విచారణలో తేలాల్సి ఉంది.మే ఒకటి శుక్రవారం రాత్రి చిత్తలూరులో గిరగాని సురేష్, ఉపసర్పంచ్ శంకర్ మధ్య గోడ వివాదంలో మాటమాట పెరిగి ఘర్షణకు దారితీసింది.శంకర్ 100 కు కాల్ చేశాడు.దింతో సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తుండగా..గిరగాని సురేష్, అతని తండ్రి వెంకన్న,దేశగాని విఠల్ విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లపై రాళ్లతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో ఇద్దరు కానిస్టేబుళ్లకు తలకు గాయాలయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించి, దాడికి పాల్పడినందుకు ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

అయితే,ఈ ఘటనపై మానవ హక్కుల వేదిక భిన్నమైన ఆరోపణలు చేసింది. స్టేషన్ బెయిల్‌కు అనుకూలమైన కేసులోనూ నిబంధనలకు విరుద్ధంగా రిమాండ్‌కు తరలించారని,ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హెచ్ఆర్ఎఫ్ నాయకులు అక్కెనపల్లి వీరస్వామి, జి.మోహన్, జి.వెంకటరమణ డిమాండ్ చేశారు.ఒకవైపు విధి నిర్వహణలో గాయపడ్డామని పోలీసుల వాదన,మరోవైపు అదుపులో అమానుషంగా వ్యవహరించారన్న ఆరోపణలతో చిత్తలూరు ఘటనపై ఉన్నతాధికారుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. దీనిపై వివరణ అడిగేందుకు శాలిగౌరారం ఎస్ఐ సైదులు కు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

## శిథిలావస్థకు చేరిన కాలువలకు మరమ్మతులు చేపట్టాలి

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలో శిథిలావస్థకు చేరిన కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని పలివెలచీకటిమామిడి గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్,దానికి అనుబంధంగా ఉన్న కాలువ పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ పలివెలచీకటిమామిడి చెక్ డ్యామ్ నుంచి సుమారు 8 గ్రామాలకు సాగునీరు అందించే కాలువల పరిస్థితి అత్యంత అధ్వానంగా ఉందని,దీనివల్ల నీటి సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతోందని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి శిథిలావస్థకు చేరిన ఈ కాలువకు మరమ్మతులు చేపట్టి ఆధునీకరించాలని కోరారు. మునుగోడు ఎమ్మెల్యే ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆమె వెంట మారగొని అంజయ్య,మేకల శ్రీనివాస్ రెడ్డి,గజ్జల బాలరాజు,మల్లేశం,గురిజ సునీల్ తదితరులు ఉన్నారు.



## డ్రైవర్లకు తప్పనిసరి రిఫ్రెషర్ శిక్షణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు భద్రతను బలోపేతం చేసేందుకు డ్రైవర్లకు తప్పనిసరి రిఫ్రెషర్ శిక్షణను అమలు చేయనున్నట్లు జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు.మానవ తప్పిదాలే ఎక్కువ ప్రమాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో, కొన్ని వర్గాలకు చెందిన డ్రైవర్లు తప్పనిసరిగా 3 రోజుల శిక్షణను పూర్తి చేయాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఖనిజ రవాణా వాహనాల డ్రైవర్లు సర్క్యులర్ జారీ అయిన తేదీ నుంచి ఆరు నెలల లోపు రాజన్న సిరిసిల్లలోని డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐడీటీఆర్)లో శిక్షణ పొందాలని సూచించారు. విద్యాసంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మూడు నెలల లోపు ఈ శిక్షణను పూర్తి చేయాలని తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ అయిన వారు కూడా ఈ శిక్షణ తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తి చేసిన తరువాత మాత్రమే లైసెన్స్ పునరుద్ధరణను పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ ఆదేశాలను అమలు చేయకపోతే శిక్షణ పూర్తి చేయని డ్రైవర్లు నడిపే వాహనాలపై డీరిజిస్ట్రేషన్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ మార్గదర్శకాలు వెంటనే అమల్లోకి వచ్చాయని, జిల్లా అధికారులు విస్తృత ప్రచారం నిర్వహిస్తూ పర్యవేక్షణతో పాటు కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు.

## కల్తీలేని ఆహారం మన చద్దన్నం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజలకు కల్తీ లేని ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలిచి ఎంతో మంది నిరుద్యోగులకు చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా అడిషనల్ ఎస్‌పి జి రమేష్ అన్నారు.నల్లగొండలో మన చద్దన్నం న్యాచురల్ ఫుడ్ స్టాల్ ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఎన్‌జి కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన వేడుకలకు అడిషనల్ ఎస్‌పి ముఖ్యంగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు కల్తీ లేని ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్న యాదగిరి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మన చద్దన్నం వ్యవస్థాపకులు యోగా మాస్టర్,ప్రకృతి విశ్లేషకులు కే.వై గిరి, కార్పొరేటర్ మల్లికార్జున్, జాతీయ ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు గ్రహీత జర్నలిస్ట్ కంది భజరంగ్,పుల్లెంల శంకర్,మన చద్దన్నం టీం సభ్యులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/తిప్పర్తి:** ఐకేపీ సెంటర్లు,మార్కెట్ యార్డుల్లో అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని మ్యాచర్,తాలుతో సంబంధం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో తడిచిన ధాన్యాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. వర్షం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ధాన్యం కొనుగో లు వేగవంతం చేసి సకాలంలో లారీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్యం భిక్షం,భీమాదనికి గణేష్,పోకల శశిధర్, దొంగరి వెంకన్న,మైల సైదులు,షాహిద్ రఫీ పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ బిజెపిదే అధికారం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో తెలంగాణాలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శివ మాదిగ అన్నారు. పశ్చిమబెంగాల్, అసోం, పుదుచ్చేరిలో బీజేపీ అధికారంలోకి రావడం పట్ల మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి మోదికే సాధ్యమన్నారు. సాయి, బాలు, సతీష్, రాంబాబు, వెంకన్న, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశంసా పత్రాలు

**ప్రజాపక్షం/తిప్పర్తి:** 2025/26 విద్యా సంవత్సరం ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో మండలంలో 560కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళవారం ప్రశంసా పత్రాలు అందజేసినట్లు ఎంఈఓ నరసింహ నాయక్ తెలిపారు.పీఎం జడ్పిహెచ్ఎస్ తిప్పర్తి, జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల,కేజీబీవీ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ప్రధానోపాధ్యాయులు, తల్లి దండ్రుల సమక్షంలో విద్యార్థులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ,కేజీబీవీ ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అపర్ణ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎసిఇ కోర్సు ప్రారంభం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని రాంపూర్ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో, ఈ విద్య సంవత్సరం నుండి ఇంటర్మీడియట్‌లో ఏసిఇ (అకౌంట్స్, కామర్స్, ఎకనామిక్స్) కోర్స్‌ను ప్రాంబిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి తెలిపారు. ఈ కోర్స్ ద్వారా భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని, విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## దైద రవీందర్ పూజలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నెల్లిబండ గ్రామంలోని శ్రీలింగమంతులుసౌడలమ్మ జాతర మూడవరోజు సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాటికల్ రోడ్ 18వ వార్డులో ఈదురుగాలులతో కూడిన వర్షానికి ఇల్లు దెబ్బతిన్న మార్కపూడి వెంకటయ్య ఇంటిని ఆయన పరిశీలించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి, ఇంటి మరమ్మతులకు తక్షణ సహాయం అందించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు రాఘవులు,ఆలయ చైర్మన్ యానాల యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

## చలివేంద్రాలు అభినందనీయం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా పెరుగుతున్న ఈకాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బుషిపాక యాదయ్య,వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




# యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణ వేగవంతం

### రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



**ప్రజాపక్షం/నల్లగొండ (నార్కట్‌పల్లి) :** జిల్లాలో రానున్న 15 రోజులు యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫన్ రవీంద్ర అధికారులకు సూచించారు. మంగళవారం చిట్యాల మండలం పెదకాపర్తి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,అదే మండలం వట్టిమర్తి గ్రామంలోని రైస్ మిల్లును ఆయన తనిఖీ చేశారు. అనంతరం సూర్యాపేట జిల్లాకు వెళ్తూ మార్గ మధ్యంలో నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ధాన్యం కొనుగోలు ఏజెన్సీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ సంతృప్తికరంగా ఉన్నప్పటికీ మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నా రు. తక్కువ సేకరణ జరుగుతున్న కొనుగోలు కేంద్రాలు, పెండింగ్ ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి, రైతులకు చెల్లింపులు ఆలస్యం లేకుండా చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రబీ ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 457 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు 800 లారీలను కేటాయించామని,మిల్లుల వద్ద అన్‌లోడింగ్ కోసం అవసరమైన హమాలీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిరోజూ టెలీ, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా సమీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్‌తో పాటు పౌర సరఫరాలు, రవాణా, సహకార, మార్కెటింగ్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొని తీసుకుంటున్న చర్యలను వివరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్‌డిఓలు, ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షించారు.పెండింగ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల విషయంలో లబ్ధిదారుల నుంచి వారం రోజుల్లో ఇల్లు నిర్మించుకునేందుకు ఇష్టం లేదని సమ్మతి లేఖలు తీసుకుని అవసరమైతే రద్దు చేయాలని తెలిపారు. అలాగే ప్రారంభం కాని ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని,L1 ,L3 కేసులపై అధికారులు త్వరితగతిన స్పందించి పైస్థాయికి పంపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఆర్డీవోలు నిరంతరం సమీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఈ నెల చివరి వారంలో గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీల్లో వార్డ్ అధికారులు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి బిల్లులు అందుతున్నాయని, ఎక్కడైనా బ్యాంక్ సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణ అధికారి పీడి రాజ్ కుమార్, డిఈ వెంకటేశ్వర్లు, ఖాన్ తదితరులు ఉన్నారు.

# అదృశ్యమైన ఏడేళ్ల చిన్నారి... తల్లి వద్దకు చేర్చిన పోలీసులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మతిస్థిమితం కోల్పో యిన తల్లి వద్ద నుంచి అదృశ్యమైన ఏడేళ్ల చిన్నారిని మిర్యాలగూడ పోలీసులు తల్లి వద్దకు చేర్చారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రాజీవ్‌నగర్ తండాకు చెందిన దివ్యకు ఒక కుమారుడు, ఒక కుమార్తె లక్ష్మి (ఏడు సంవత్సరాలు) కలరు. రెండు సంవత్సరాల క్రితం దివ్య భర్త చనిపోవడంతో ఆమె మానసికంగా ఇబ్బంది పడి మతిస్థిమితం లేకపోవడం వల్ల పిల్లల ఆలనాపాలన చూసుకోవడం ఇబ్బంది ఏర్పడింది. దీంతో పిల్లల సంరక్షణ బాధ్యతలను దివ్య తల్లి దుర్గ తీసుకున్నారు. అయితే దివ్య కొన్నిసార్లు ఎవరికి చెప్పకుండా తన తల్లి వద్ద నుంచి కుమార్తె లక్ష్మి ని తీసుకోని వెళ్లి మానసిక అస్థిర స్థితిలో తిరుగుతూ తరువాత ఇంటికి తిరిగి వస్తుండేది. ఈ క్రమంలో ఏప్రిల్ 25న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దివ్య తన కుమార్తె లక్ష్మి ని తీసుకోని బయటకు వెళ్లింది. తిరిగి ఆదివారం సాయంత్రం దివ్య ఒంటరిగా రావడంతో లక్ష్మి గురించి తల్లిని అడగగా స్పష్టమైన సమాచారం ఇవ్వలేదు. దాంతో కుటుంబసభ్యులు లక్ష్మి ని వివిధ ప్రదేశాల్లో వెతికినా ఎక్కడ కనిపించలేదు. దీంతో లక్ష్మి కనిపించడం లేదంటూ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు అన్ని బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు అతికించి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసి పాప ఆచూకి కనుగొనేందుకు గత పది రోజుల నుంచి విశ్వ ప్రయత్నం చేసినా ఫలితం లేకుండాపోయింది. చివరి ప్రయత్నంగా డీఎస్పీ రాజశేఖర్‌రాజు, వన్ టౌన్ సీఐ నాగభూషణం, టూ టౌన్ సీఐ సోమనర్సయ్య, వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డిలు తమ 30 మంది సిబ్బందితో పట్టణంలో 30 భాగాలుగా విభజించి తీవ్రమైన గాలింపు చేపట్టగా ఇట్టి సమాచారం పది రోజులుగా పాపకు ఆశ్రయమిస్తున్న ఒక మహిళ తెలుసుకోని అట్టి పాపను సోమవారం పోలీసులకు అప్పగించింది. ఇట్టి పాపను మంగళవారం పోలీసు వారు తల్లి, అమ్మమ్మ సమక్షంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖకు అప్పగించారు. కాగా పాప ఆచూకి కనుగొనే విషయంలో సహకరించిన వారందరికి డీఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## నేటికీ ప్రారంభం కాని ధాన్యం కొనుగోళ్లు....

### కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతన్న....పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని మరిపడిగ గ్రామ పిఏసిఎస్ కేంద్రంలో నేటికి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభం కాకపోవడంతో రైతులు పిఏసిఎస్ కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోళ్ళు ప్రారంభం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో సుమారు 320 రైతులు ఉండగా కేవలం 18 మంది రైతులకు మాత్రమే ఆన్‌లైన్‌లో వరి పంటకు సంబంధించిన వివరాలు నమోదు కావడంతో వారు తీసుకువచ్చిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలలో కొనుగోలు చేయడంతో మిగిలిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక మండల వ్యవసాయాధికారి వద్ద రైతులు పంట వేసే ముందు వెళ్ళి పంట వివరాలు నమోదు చేసుకోవాలి కాని అధికారుల నిర్లక్ష్యంతో కేవలం 18 మంది రైతుల పేర్లు మాత్రమే ఆన్‌లైన్‌లో కనబడుతుండడంతో మిగిలిన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రైతులు స్థానిక ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యను, ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

## డిసిసి కార్యదర్శిగా నేరేళ్ళ మధు గౌడ్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** డిసిసి కార్యదర్శిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేరేళ్ళ మధు గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ పెద్దలు పార్టీ జిల్లా కార్యదర్శిగా నియామకం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా నియామకం చేసిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సహకరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజాకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి ఎన్నికయ్యారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పార్టీ పెద్దల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా జిల్లాలో పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, తన తండ్రి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజాకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.